



# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 27-12-2023 సంపుటి : 06 సంచిక : 106 పేజీలు : 8 వెల : రూ 3-00

# లయోలా మైదానంలో 'ఆడుదాం- ఆంధ్ర' క్రీడా వేడుకలను ప్రారంభించిన సీఎం జగన్



**గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాం: సీఎం జగన్**
**ఆడుదాం ఆంధ్రా టోర్నీ ఇక నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తాం**
**47 రోజులు, ఐదు దశల్లో క్రీడాపోటీల నిర్వహణ.**
**రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ వార్డు సచివాలయాల స్థాయి నుంచి పోటీలు మొదలు..**
**1.22 కోట్ల మంది క్రీడాకారులు, వీక్షకుల రిజిస్ట్రేషన్లు**






గుంటూరు డిసెంబర్ 26 దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ ఆడుదాం ఆంధ్ర ను గుంటూరు జిల్లా నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్ లో సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులకు పంపిణీ చేయబోయే కిట్లను పంపిణీ చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. మొదలవుతున్న ఈ క్రీడా సంబరాలు దేశ చరిత్రలోనే ఒకమైలు రాయిగా నిలబడిపోతుందని చెప్పడానికి గర్వపడుతున్నా. మంగళవారం నుంచి జరిగే ఈ కార్యక్రమం మరో 47 రోజులపాటు ఫిబ్రవరి 10వ తేదీ దాకా ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుంది. ఇవి అందరూ పాల్గొనే ఒక గొప్ప పండుగగా చరిత్రలో నిలబడిపోతుంది అని సీఎం జగన్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం వెనుక మన ప్రభుత్వానికి రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయని సీఎం జగన్ చెప్పారు. గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే వ్యాయామం క్రీడల వల్ల అనారోగ్య సమస్యలు దూరమైపోతా యనేది రెండో ఉద్దేశమని సీఎం జగన్ చెప్పారు. ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను అచీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం వివరించారు. ఆడుదాం ఆంధ్రా మనందరి ఆట ఇది అందరూ పాల్గొనే గొప్ప పండుగగా చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతి ఊరులోనూ జరిగే ఈ కార్యక్రమం ద్వారా వ్యాయామం క్రీడల వల్ల ప్రతి మనిషికి ఆరోగ్యపరంగా ఎంతమేలు జరుగుతుంది. ఎంత అవసరం అనే విషయాలను తెలియజేసేందుకు ఈ టోర్నీ ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమంలా ఉపయోగపడుతుంది. ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడలు ఎంత అవసరమో తెలియజేసేందుకు ఒక ప్రొగ్రాంలా ఇది ఉపయోగపడుతుంది అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల బీపీ కంట్రోల్‌లో ఉంచుకోగలుగుతామని టైప్?2 డయాబెటీస్ నిరోధించడంలో క్రీడలు క్రియాశీలకంగా పనిచేస్తాయని వ్యాయామం ఎంతముఖ్యమో తెలియజేస్తున్నామని వివరించారు. విలేజ్ క్లినిక్స్ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట ద్వారా గ్రామస్థాయిలో ప్రివెంటీవ్‌కేర్ మీద దేశం మొత్తం గర్వపడేలా మన (మిగతా 7లో)

## ఉస్మానియా ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి..


## కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ



హైదరాబాద్: దేశవ్యాప్తంగా కరోనా మళ్లీ అలజడి సృష్టిస్తోంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా116కేసులునమోదుకాగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో ప్రస్తుతం4,170యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్. 1కేసులు69కి చేరాయి. కాగా.. తెలంగాణలో సైతం కరోనా మహమ్మారి విస్తరిస్తోంది. హైదరాబాద్?లోని ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కారణంగా ఇద్దరు రోగులు మృతి చెందారు. ఊపిరితి త్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ లో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర అనారోగ్యానికి గురైఆస్పత్రిలోచేరాడు. అతనుకూడాచికిత్స పొందుతూ ప్రాణాలుకోల్పోయాడు . కాగా.. ఆఇద్దరురోగులకుకరోనా ఆస్పత్రి సుపరిండెంట్ నాగేంద్ర పేర్కొన్నారు . ప్రస్తుతం తెలంగాణలో 55, ఏపీలో 29 యాక్టివ్ కేసులు ఉన్నట్టుసమా చారం. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో? దేశ వ్యాప్తంగా నైట్ కర్ఫ్యూ విధించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

# దూకుడు పెంచిన జనసేనాని

**నేడు కాకినాడకు రానున్న పవన్ కళ్యాణ్**
**మూడ్రోజులపాటు ఇక్కడే మకాం**



కాకినాడ,డిసెంబర్26 ): జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. మూడు రోజుల పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాపై దృష్టి సారించబోతున్నారు. కాకినాడలో ఆయన బస చేయబోతున్నారు. 27న కాకినాడ చేరుకోనున్న పవన్ 28,29, 30 తేదీల్లో నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేయనున్నారు. గతంలో వారాహియాత్రను దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో పవన్ పూర్తి చేశారు. అదే సమయంలో.. ఉమ్మడి జిల్లాలో జనసేనకు పొత్తుల్లో భాగంగా ఎక్కువ స్థానాలు కేటాయించే అవకాశం ఉంది. ఇప్పటికే వాటిపై ఓ స్పష్టత వచ్చిందని జనసేన వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో పార్టీ నేతలందర్నీ సమన్వయం చేసుకుని.. కూటమి విజయానికి ఏం చేయాలన్నదానిపై వ్యూహ రచన చేసే అవకాశం ఉంది. గత అనుభవాలు, బలాలను దృష్టిలో పెట్టుకుంటే ఉభయగోదావరి జిల్లాల్లో టీడీపీ, జనసేన ఎలాంటి అరమరికలు లేకుండా కలిసి పోటీ చేస్తే క్లీన్ స్వీప్ చేయవచ్చన్న అంచనాలు జనసేన, టీడీపీ వర్గాల్లో ఉన్నాయి. అందుకే జనసేన పార్టీ చేసే స్థానాల్లో బలమైన అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు? టీడీపీ పోటీ చేసే చోట్ల నేతలంతా సమన్వయంతో? పని చేసుకుని మంచి పలితాలు సాధించేలా అందరికీ దిశానిర్దేశర చేయాలని పవన్ అనుకుంటున్నారు. తెలుగుదేశం, జనసేన ఇప్పటికే అంతర్గత చర్చలు.. సర్వేల ద్వారా.. ఏయే స్థానాల్లో ఎవరెవరు పోటీ చేస్తే బాగుంటుందో ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చారని ఆయా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేన పోటీ చేసే స్థానాల విషయంలో ఎక్కువ చాన్స్ లు ఉన్న చోట్ల పరిస్థితిపై అధ్యయనం చేయడం, నేతలకు కర్తవ్య బోధచేయడం.. చేరికలను ప్రోత్సహించడానికి పవన్ కాకినాడలో మూడు రోజుల పాటు మకాం వేస్తున్నట్లుగా ఉంది. జనసేనానికి రాజకీయం ఇప్పుడు పూర్తిగా వేరని.. ఆ పద్దతిలోనే రాజకీయం చేస్తారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పవన్ పర్యటనలకు వచ్చే వారు ఒక్క శాతం అయితే.. బయటకు రాని వారు.. 90 శాతం ఉంటారని వారందరి చేతా ఓట్లు వేయించుకోవాలంటే.. సమైక్యంగా ఉండాలని అనుకుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో జనసేన ప్రభావాన్ని తగ్గించడానికి వైసీపీ అధినేత జగన్ చాలా ఎలాన్లు వేస్తున్నారు.

## ప్రధాని మోడీని కలిసిన సీఎం రేవంత్, భట్టి విక్రమార్క..



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు భేటీ అయ్యారు. తెలంగాణ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ప్రధాని మోడీని కలిసేందుకు మంగళవారం రేవం త్, భట్టిలు ఢిల్లీకి చేరుకున్నారు. పిఎం అధికారిక నివాసంలో మోడీతో సమావేశమై.. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే.. విభజన హామీలు, అభివృద్ధి ప్రాజెక్టులు, రాష్టానికి సంబంధించిన పలు అంశాలపైఈ సందర్భంగా ప్రధాని మోడీతో చర్చించినట్లు సమాచారం.

## 4 జిల్లాల ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించిన డీఐజీ సెంథిల్ కుమార్.



విభారె న్యూస్ డిసెంబర్ 26 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 4 జిల్లాల ఎస్పీ లతో సమీక్షా సమావేశం నిర్వహించిన కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ ఐపియస్. కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయం లో కర్నూలు,కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ ఐపియస్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి యస్. సెంథిల్ కుమార్ ఐపియస్ మాట్లాడుతూ 2024 లోక్ సభ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల బదిలీల పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ ఐపియస్ తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల బదిలీలు,ఎన్నికలతో సంబంధం ఉన్నవారు, దీర్ఘకాలంగా ఒకే చోట ఉన్నవారిని ఎన్నికల విధులలో ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. 3 ఏళ్ళుగా ఒకే జిల్లాలో ఉన్నవారిని కొనసాగించకూడదని సూచించిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసుశాఖలోని అడిషనల్ ఎస్పీ,డీఎస్పీ స్థాయి నుంచి ఎస్సై స్థాయి వరకు డిప్యూటేషన్ లలో పని చేస్తున్న వారి ఆయా కాల పరిమితి ని బట్టి కొత్త జిల్లాల ప్రకారం జనవరి లోగా చేపట్టాల్సిన బదిలీల ప్రక్రియ పై ఆరా తీసి కర్నూలు రేంజ్ డిఐజి చర్చించారు. కర్నూలు రేంజ్ పరిధిలో గతంలో విధులు నిర్వహించిన పోలీసు అధికారుల రికార్డులను పరిగణనలోనికి తీసుకోని నివేదికలు సిద్ధం చేసి పారదర్శకంగా బదిలీలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతోందని,ఎన్నికల సన్నద్ధత,శాంతిభద్రతల పరిరక్షణ పై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు జాగ్రత్తల చర్యలు పాటించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి సూచించారు. ఈ సమిక్ష సమావేశంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్,నంద్యాల జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి ఐపియస్, కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్,అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపియస్ పాల్గొన్నారు.

# ఉద్యమాంధ్రప్రదేశ్‌గా ఆంధ్రా

**హామీలు నెరవేర్చడంలో జగన్ విఫలం**
**తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



అమరావతి,డిసెంబ్26 ఆంధ్రప్రదేశ్ ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారిందని ఇందుకు సమ్మెలే నిదర్శనమని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అంగన్‌వాడీలు, మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యారని అన్నారు. పాద యాత్రలో నోటికొచ్చిన హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత అందరినీ మోసం చేశారని లోకేష్ తీవ్రస్థాయి లో మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన అమరావతి లో మీడియాతో మాట్లాడుతూ అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, త్వరలో వాలంటీర్లు.. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ రోజు నుంచి ప్రారంభమవుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు కూడా టీడీపీ పూర్తి స్థాయి మద్దతు ఇస్తోందన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు ఎలా అయితే రాష్ట్ర వ్యాప్తం గా టీడీపీ శ్రేణులు మద్దతు తెలిపా యో.. అలానే సమస్యల పరిష్కా రానికి పోరాడుతున్న మున్సిపల్, ఆశా వర్కర్లకు కూడా మద్దతు తెలపాలని పిలుపు ఇస్తున్నామని నారా లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రం లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు విసుగెత్తి ఉన్నారని , వైసీపీ ప్రజాప్రతినిధులపై తీవ్ర వ్యతిరేకత ఉందని, వైసీపీ నియంత పాలనకు ప్రజలే త్వరలో ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారనివిజయానికికృషిచేయాలన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

విజయనగరం డిసెంబర్ 26 తాసుబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయనగరం జిల్లా, ఎల్. కోట మండలం దాసుళ్ల పాలెం గ్రామం లో నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఆనందదాయకంగా ఉంది వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరు న హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. అలాగే తాసుబెల్లి ఫౌండేషన్ అనునిత్యం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సపోర్ట్ చేస్తున్న అందరికి పేరు పేరు న ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఆదివారం వైద్య శిబిరం కు గాను వారం రోజులుగా గ్రామం ప్రజల సమక్షంలో వారిరువురు కి సన్మానించి సత్కరించటం జరిగింది.

# సంపాదకీయం

బుధవారం 27-12-2023

## ఉపాధి విధివిధానాలు మార్చాల్సిందే!

ఉపాధిహామీ పథకం దుబారా కాకుండా నిర్మాణాత్మక ప్రయత్నాలు సాగడం లేదు. ఈ పథకంలో కేంద్రానిదే పెత్తనం కావడంతో, రాష్ట్రాలకు భాగస్వామ్యం లేకపోవడంతో అసలు లక్ష్యం నెవేరడం లేదు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా ఉంది. దీనిని పక్కనపెట్టిన కేంద్రం మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను తీసుకొచ్చిందని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శిస్తున్నాయి. నిజానికి గ్రామాల్లో కొవిడ్ కష్టకాలం తర్వతా ఉపాధి అవకాశాలు తగ్గాయి. గ్రామీణ అర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్నది. ఈ క్రమంలో గ్రాసమస్థాయిలో పనులు పెంచడం, విస్తరించడం ద్వారా ఉపాధిహామీని బలోపేతం చేయడంతో ప్రజలకు, కార్మికులకు పనులు కల్పించాలి. అయితే కేంద్రం మాత్రం ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ వస్తున్నదన్న విమర్శలు కూడా ఉన్నాయి మరోపైపు పెరిగిన ఎరువులు పెట్రోల్ ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యసాయరంగం పంట పెట్టుబడులు పెరుగు తున్నాయి. ఈ క్రమంలో రైతులను అదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హమీని అనసంధానం చేయాల ని డిమాండ్ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఈ పథకంతో నిర్దుష్టమైన పనులు జరగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్ ఉన్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో గత కొన్నేళ్లుగా వేలకోట్లు వృధా అవుతున్నాయి. చెరువుల పూడికతీత, వాటర్ షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. అయితే ఇవేమీ పట్టించుకోక పోగా కొన్ని పనులపై కొర్రీలు పెడుతున్న కేంద్రం ఆ డబ్బులు వాపస్ చేయాలన్న డిమాండ్ తీసుకుని వచ్చింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంటల ఆరబోతకు కల్లాలను నిర్మించుకుంటే కేంద్రం అభ్యంతరం తెలిపింది. రైతులకు ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఇకపోతే తీర ప్రాంతాల్లోని రాష్ట్రాల్లోలో చేపలు ఎండబెట్టుకునేందుకు ఇదే తరహా సిమెంట్ కల్లాలను ఉపాధి హామీ పథకంలో భాగంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాయి. ఇది కూడా ఓ రకంగా మంచిపనిగానే చూడాలి. కల్లాల నిర్మాణానికి, చేపలు ఎండబెట్టే వేదికల నిర్మాణానికి పెద్దగా తేడా లేదు. కానీ కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో రైతులు నిర్మించుకున్న కల్లాలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నిజానికి రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉపాధిహామీ పనులతో నిర్మాణాత్మక పనును చేపట్టాలి. కార్పొరేట్లకు రాయితీల వర్షం కురిపిస్తున్న కేంద్రప్రభుత్వం పేదలకు ప్రయోజ నకారిగా ఉన్న ఉపాధి హామీ చట్టం ఉసురు తీసేందుకు ప్రయత్నించడం ఆందోళనకరం. నరేంద్ర మోడీ గద్దెనెక్కినప్పటి నుండి 'ఉపాధి' పట్ల చిన్నచూపు చూస్తున్నారని లెఫ్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కనీసం వంద రోజులైనా పని కల్పించాలని, కోరుకున్న వారందరికీ పని ఇవ్వాలనేది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇది దుర్వినియోగం అవుతోందని గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీ నియామకం జరిగింది. ఈ చట్టంలో తీసుకురావాల్సిన మార్పులు, కేటాయించే పనులు, వాటిలో తీసుకుని రావాల్సిన మార్పులు, ఖర్చులు, రాష్ట్రాల మధ్య తేడాలు లాంటి అంశాలను పరిశీలిస్తారని ప్రభుత్వం చెబుతోంది. ఉపాధి పథకం నిజంగానే దుర్వినియోగం అవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఉత్తుత్తి పనులకు కోట్లు వెచ్చించడం మంచిది కాదు. నిర్మాణాత్మక పనులు చేపడితే దేశ సంపద కూడా పెరుగుతుంది. కరోనా కాలంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు నరేగా సంజీవనిగా మారింది. నగరాల్లో పనులు లేక, బతకలేక కాలినడకన బయల్దేరిన కష్టజీవికి స్వగ్రామంలో ఇంత కూడు పెట్టింది ఈ చట్టమే. ఆ పరిస్థితుల్లో 389 కోట్ల పనిదినాలను కల్పించింది. ఆ తరువాత ఏడాది కేంద్రం పని దినాలను 363 కోట్లకు తగ్గించేసింది. 2022-23 బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లే కేటాయించారు. ఇది 2021-22 సవరించిన అంచనాల కంటే 25 శాతం తక్కువ. తాజాగా నియమించిన అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీకి ఇచ్చిన మార్గదర్శకాలను బట్టి చూస్తే ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలే కనిపిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఈ కమిటీ జనవరి నాటికి నివేదిక ఇస్తే, బడ్జెట్‌లో ఈ చట్టానికి కేటాయిస్తున్న నిధులకు మరింతగా కోత పెట్టాలని ప్రభుత్వం భావిస్తోందన్న ఆందోళన వఉంది. కేంద్రం లెక్కల ప్రకారమే దేశంలో 23 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మికులు, పేదలతో పాటు పట్టణ పేదలు కూడా పనులు కల్పించి నిర్మాణాత్మక పనులు చేపడితే దేశ సంపద కూడా వృద్ధి చెందగలదు. అలాగే గ్రామాల్లో పనులను కల్పించి, అవసరమైన పనులు చేపడితే ఉపయుక్తంగా ఉంటుంది.

## వైభవంగా పగల్పత్తు శాత్తుమొర్రై



అహోబిలం దృశ్యాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 విభారె న్యూస్ :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం పగల్పత్తు శాత్తుమొర్రై కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ప్రహ్లాదవరద స్వామివారిని నాచ్చియార్ తిరుక్కోలం లో అలంకరించి, రంగ మంటపంలో ఆళ్వార్ల మధ్య కొలువుదీర్చారు.అనంతరం అహోబిల మఠం 46వ పీఠాధిపతి సంప్రదాయం ప్రకారం పల్లకిలో ఆలయానికి వేంచేసి సేవాకాలం నిర్వహించారు. స్వామివారిని ఆలయ మాల వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, మఠం ప్రతినిధి సంపత్, ఓఎస్డి శివప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం




ఎమ్మిగనూరు టౌన్, డిసెంబర్ 26 విభారె న్యూస్:-అనగారిన వర్గాల అభ్యున్నతికై ఆవిర్భావం నుండి సమరశీల పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీ దేనని పార్టీ పట్టణ కార్యదర్శి రంగన్న అన్నారు. పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో పట్టణ మాజీ కార్యదర్శి మౌనయ్యా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రష్యాలో 1917 అక్టోబర్ నెలలో విజయవంతమైన సోషలిస్టు మహా విప్లవం ప్రభావంతో 1925న భారత దేశంలోని కాన్పూర్ నగరంలో పార్టీ ఆవిర్భవించిందని నాటినుండి బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటూనే స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు . తెలంగాణలో దున్నేవానిదే భూమి అనే నినాదంతో పోరాటాలు చేసి పది లక్షల ఎకరాలను పేద రైతులకు పంచిన చరిత్ర ఉందన్నారు. ఆ పోరాటంలో 4500 మంది పార్టీ కార్యకర్తలు పశువులు బాసారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్ యాదవ్ దాదావలి జబ్బర్ వీరేష్ తిమ్మ గురుడు రాజీవ్ విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి... ఏపీజేఎఫ్.







ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 26 విభారె న్యూస్:-రాష్ట్రంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే యండి ఫారుక్, జాప్‌పట్టణ అధ్యక్షుడు రజాక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి పత్రికల ముఖంగా తెలియజేస్తూ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తున్నారని, ప్రస్తుతం అలాంటి వారిపై తరచూ దాడులు జరుగుతున్నాయిని అన్నారు. ప్రభుత్వం అధికారులు జర్నలిస్టుల రక్షణకై పాటుపడాలని, సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రహిమాన్, జిలాన్, నూర్ అహ్మద్, రాజు, శంకర్, నాగరాజు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రఎమ్మెల్యే గంగుల నాని



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని,

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 విభారె న్యూస్ :- వైకాపా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని జరిగిందని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. మంగళవారం స్థానిక వైపిపియం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ నీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువతకు అందివ్వడం జరిగింది అన్నారు. కానీ ఇప్పుడు యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు వైకాపా ప్రభుత్వం ప్రతిభ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడలు ఆడడం వల్ల యువతకు మంచి ఆరోగ్యం, దేహ దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. వారిని క్రీడాకారులుగా తయారు చేసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఆయన క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరినాధరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి,బాలబ్బి, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, వైకాపా నాయకులు కూలూరు నరసింహారెడ్డి, ఆజాద్ గంగుల రామిరెడ్డి, సునీల్ తదితరుల క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 42 వ రోజు అన్న ప్రసాద వితరణ.



విభారె న్యూస్ డిసెంబర్ 26 ఎమ్మిగనూరు.శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 42వరోజు 26- 12- 2023 మంగళవారం దాతలుఎమ్మిగనూరు వాస్తవ్యులుశబరిగిరి ఆశ్రమం రంగారెడ్డి గురుస్వామి శిష్య బృందంచల్లా పెద్దక్క వారి కుమారుల సేవ ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేసినారు.వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి.కృపా కటాక్షములు ఉండాలని ,ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనిస్వామి వారిని ప్రార్థిస్తూ.ఆలయంలో అన్నదానం పెట్టదలచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేయించుకోగలరు.అదేవిధంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని,స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని కోరుతున్నాము..ఇట్లు - ఆలయకమిటీ సెల్: 9951801818.

## వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ప్రజలగోడు





విభారె న్యూస్ డిసెంబర్ 26 కోడుమూరు.వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కోడుమూరు అసెంబ్లీ సి.బెళగల్ మండలం పోలుకల్ బ్రహ్మణదోడ్డి గ్రామలలో జరిగిన కార్యక్రమంలో బిజెపి కోడుమూరుఅసెంబ్లీ కోకన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ ఏఇ శ్రీనివాసులు కమ్యూనిటీ హెల్త్ శ్రావణి అగ్రికల్చర్ మల్లేష్ కుమార్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పథకాల గురించి వివరిస్తూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్ లకు ఐదులక్షల ప్రమాద బీమా వర్తించే విధంగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆరోగ్య పాలసీలని చేసుకుని మీ జీవితాలను ముందుకు నడిపించుకోవాల్సిందిగా కోరుతూన్నామన్నా ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ సి.బెళగల్ మండల అధ్యక్షుడు దేవన్న రాజేష్ నీలప్ప రాజశేఖర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న ఆలయంలో అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయనున్న దేవాదాయశాఖ మాత్యులు.

విభారె న్యూస్ డిసెంబర్ 26 శ్రీశైలం.శ్రీశైల మల్లన్న దేవస్థానంలో 215.04 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టబడ్డాయి. ఈ అభివృద్ధి పనులకు గంగాధర మండపం వద్ద ఈ రోజు (27.12.2023) ఉదయం గం. 11.21 ని.లకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, దేవదాయశాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ శంకుస్థావన చేయనున్నారు. స్థానిక శాసనసభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. రేపు ఉదయం సుమారు గం.10.30 నిలకు శంకుస్థావన పూజాదికాలు ప్రారంభమవుతాయి.కావున పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమానికి విచ్చేయవలసినదిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

## శ్రీశైలం మల్లన్నకు వెండి రథోత్సవ సేవలు.

విభారె న్యూస్ డిసెంబర్ 26 శ్రీశైలం.శ్రీశైలం మహా క్షేత్రంలో మల్లికార్జున స్వామికి సహస్ర దీపాలంకరణ వెండి రథోత్సవ సేవ మంగళవారం విశేషంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలోని సహస్రదీపాలంకరణ మండపంలో దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా పూజాదికాలు చేశారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వెండి రథంలో ఉంచి వేదమంత్రోచ్చారణలతో, మంగళ వాయిద్యాల నడుమ విశేషంగా వెండి రథోత్సవ సేవ చేశారు.



# అస్తమించిన విప్లవ సింహం...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 26 అస్తమించిన విప్లవ సింహం మాజీ కమ్యూనిస్టు యోధుడు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్యాపిలి మండల సీనియర్ నాయకుడు కల చెట్ల వెంకటేశ్వర్లు గారు పాత తరం పెత్తందారుల గుండెలలో రైలు పరిగెత్తించిన మహా నాయకుడు నమ్మిన సిద్ధాంతం కోసం. స్వార్థపు రాజకీయ నాయకుల కుట్ర కుటుంబాన్ని బలి చేసుకుని బడుగు బలహీన వర్గాల కోసం ఎస్సీ ఎస్టీల కోసం అనేక భూ పోరాటాలు చేసి కుట్రలు కుతంత్రాలకు మారుపేరైన ప్రస్తుత రాజకీయ నాయకుల కుళ్ళు కుతంత్రాలకు కుటుంబాన్ని తనను తాను బలి చేసుకున్న నేత ఈరోజు సాయంకాలం హస్తమించడం జరిగింది అని తెలియజేయడానికి బాధాతప్త హృదయంతో తెలియజేస్తూ ఆ మహా నాయకుడు ఆశయాలు కొనసాగించడానికి మహా శక్తివంచన లేకుండా పోరాడుతామని ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగండికోట రామ సుబ్బయ్య అన్నారు.

# ఏపీలో గ్యారంటీలను నమ్ముకుంటున్న కాంగ్రెస్



విజయవాడ, డిసెంబర్ 26, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఉందా? లేదా? అనే డౌట్‌కు చెక్ పెడుతూ స్ట్రాటెజీస్‌కు క్లాప్ కొట్టింది కాంగ్రెస్ హైకమాండ్. ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్యం ఠాకూర్‌కు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటక, తెలంగాణలో పవర్ చేజిక్కింది. అంతే వైట్ నాట్ ఏపీ? అంటూ రాహుల్ గాంధీ బెల్ మోగించారు. తెలంగాణ ఎన్నికల టైమ్ నుంచే ఆయన ఇప్పుడు ఏపీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాహుల్ మాట రీసౌండ్ ఇవ్వడమే కాకుండా ఏపీ కాంగ్రెస్‌లో కదలిక కన్పించింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలు, బెజవాడలో పొలిటికల్ ఎఫైర్స్ మీటింగ్, ఇలా చాన్నాళ్ల తరువాత ఢిల్లీతో ఫోన్–ఇన్‌ల పర్వం మొదలైంది. రాహుల్ ఏపీపై ప్రధానంగా దృష్టి పెట్టడంతో రీసెంట్ టైమ్‌లో యాక్టివిటీ పెరిగింది. అందుకు నిదర్శనంగా హైకమాండ్ నుంచి ఏపీ కాంగ్రెస్ నేతలకు లేటెస్ట్‌గ పిలుపు వచ్చింది. డిసెంబర్ 27న ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సమాలోచనలు జరుగనున్నాయి. ఏపీపై రాహుల్ స్పెషల్ ఫోకస్ పెట్టారనదీ క్లియర్. మరి ఏపీ స్పెషల్ స్టేటస్ ప్రధాన అజెండాగా ఉండబోతుందా? కర్ణాటకలో ఐదు.. తెలంగాణలో ఆరు.. ఏపీలో ఎన్ని గ్యారెంటీలు ఉంటాయి..? అనేదీ ఆసక్తికరంగా మారింది. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో రాహుల్ ప్రియాంక విస్తృతంగా పర్యటించారు. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇక ఏపీలో కూడా రాహుల్. ప్రియాంక పర్యటనలు ఉంటాయని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఇప్పటికే చెప్పారు. రాహుల్ దిశా నిర్దేశంతో ఏపీ కాంగ్రెస్‌లో చాన్నాళ్ల తరువాత జోష్ కన్పిస్తోంది. ఏపీలో కాంగ్రెస్? సెంట్రల్‌లో ఇండియా కూటమి గెలుపు ఖాయమనే ధీమా విన్పిస్తోందిలా. ఏపీలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరొగచ్చిన ఉండవల్లి నుంచి పాజిటివ్ వైబ్స్ , కామ్రేడ్ నారాయణ పొత్తు రాగం తెరపైకి రానే వచ్చాయి. మొత్తానికి చాన్నాళ్ల తరువాత ఏపీ కాంగ్రెస్ చర్చల్లో తళుక్కుమంటోంది. ఏపీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఇండియా కూటమి భాగస్వాములతో అల్రెడీ రూట్ మ్యాప్ ఖరారైందా? ఆ డైరెక్షన్‌లో సాగాలని డిసెంబర్ 27న ఢిల్లీ జరిగే మీటింగ్‌లో దిశా నిర్దేశం చేయనున్నారా? పొత్తులు సహా ఏపీలో ఎన్ని గ్యారెంటీలు.. అందులో స్పెషల్ స్టేటస్ ప్రాధాన్యంగా ఉండబోతుందా? అనే చర్చ జరుగుతోంది.

# తుగ్లక్ జగన్ కి వినపడేలా మోత మోగిద్దాం : -సిఐటియు

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 26 అంగన్వాడీలకు జన విజ్ఞాన వేదిక,యుటిఎఫ్,రైతు సంఘం,ఆవాజ్ కమిటీల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. డోన్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 15వ రోజు మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కాళీ కంచాలపై గరిటలతో మోత మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మాణిక్యం శెట్టి,సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం,యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.వై.సుబ్బరాయుడు,ఎన్.ఎన్.బాబు,అబ్దుల్ లతీఫ్, నరసింహారెడ్డి,లక్ష్మయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లంకా సుబ్బారాయుడు, మండల గౌరవాధ్యక్షుడు కోయిలకొండ నాగరాజు,మండల అధ్యక్షుడు బి.నాగమద్దయ్య,సిఐటియు మండల,పట్టణ అధ్యక్షులుపి.రామాంజనేయులు,నక్కశ్రీకాంత్,ఆవాజ్ మండల కార్యదర్శి అక్బర్ బాషా,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సులోచన పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు 15 రోజులుగా రోడ్డున పడి సమస్యలు పరిష్కరించాలని అడుగుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వినపడడం లేదని రాష్ట్రంలోచిరుద్యోగులు,కార్మికులు ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతుంటే ఆయన మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు ఆడదాం ఆంధ్ర అంటూ ఆట పాటలతో ఆనందంలో మునిగి తేలుతూ పిచ్చి తుగ్లక్





పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరవాలని ఇచ్చిన వాగ్దానాలను గుర్తు తెచ్చుకొని అమలు చేయాలని లేదా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ,పెండింగ్ లో ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం,మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు,మినీ వర్కర్లకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,ఆఖరి వేతనంలో 50% పెన్షన్,హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టడం,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచడం,సర్వీస్ లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,బీమా అమలు,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, ఎలిమెంటరీ స్కూళ్లకు ఇచ్చే విధంగా సెలవులు,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయడం,పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు,2017 టీఏ బిల్లులు,ఇతర బకాయిలు చెల్లించడం,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించడం,ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రహమద్ బి,సుమలత, యశోద,లక్ష్మీస్వరి,సుభద్ర,శ్రీలత,విజయలక్ష్మిఆదిలక్ష్మి,,రాజేశ్వరి శ్యామల, ప్రమీల ఆయాలు ధనలక్ష్మి,మాధవి,అరుణ,లక్ష్మీదేవి,మాసుంబి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు వైస్సార్సీపీ నుండి టీడీపీ లోకి చేరిక...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 26 ప్యాపిలి మండలం, హుసేనాపురం గ్రామానికి చెందిన 20వైసిపి కుటుంబాలు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేడు వైసిపి పాలనలో ఉపాధి లేక బంగి లాంటి చేడు అలవాట్లతో యువత తప్పుదావా పడుతున్నారని, ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గాన్నికి న్యాయం జరగలేదని కాబట్టి తెలుగుదేశంపార్టీని గెలిపించుకోని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హుసేనాపురం గ్రామం వైసిపి నుండి టీడీపీలోకి చేరినవారు:తలారి ఓబులేష్,తలారి నరేష్,తలారి సుబ్రహ్మణ్యం, జల్లి నాగేశ్వరరావు, తలారి సూరి, షేక్ అబ్దుల్లా, కురువ వెంకటేష్, హరి,





ధనుంజయుడు, జెర్రీ మధు ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతం కాటమయ్య, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు తదితరులు...హుసేనాపురం టీడీపీ నాయకులు: మురళి రెడ్డి, జనార్ధన్, శ్రీనివాసులు, ప్రహల్లాద, తిమ్మారెడ్డి, ఆర్ శ్రీనివాసులు, ఇమాముల్, శ్రీనివాసరెడ్డి, కుమార్.

# లయోలా మైదానంలో ఆడుదాం- ఆంధ్ర క్రీడా వేడుకలను ప్రారంభించిన సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయని అన్నారు. ఇందులో భాగంగా వ్యాయామం ఎంత అవసరమో అనేది కూడా గ్రామస్థాయిలోకి ఒక సందేశం తీసుకెళ్లే గొప్ప కార్యక్రమం ఇదని వివరించారు. బీపీ ఎక్కువైందంటే గుండెకు సంబంధించిన అనేక రోగాలు వస్తాయని షుగర్ ఎక్కువైనా కిడ్నీకి న్యూరాలజీకి సంబంధించి రకరకాల రోగాలు వస్తాయని ఇటువంటివి అన్నీ కంట్రోల్‌లో ఉండాలంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటే కచ్చితంగా గ్రామస్థాయి నుంచి వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వం గట్టిగా భావిస్తుంది కాబట్టే గ్రామస్థాయి నుంచి ఈ కార్యక్రమానికి అడుగులు వేశామని వివరించారు. రెండో ఉద్దేశంగా క్రీడలు సచివాలయం స్థాయి నుంచి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి వరకు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఉద్దేశం గ్రామాల్లోని ఆణిముత్యాలను వెతకడం, వారిని సానబట్టి ఆ ఆణిముత్యాన్ని వజ్రంగా మలిచి దేశానికి పరిచయం చేయడం ఇంకో ముఖ్య ఉద్దేశమని వివరించారు. గ్రామీణ ఆణిముత్యాలను దేశానికి అందిస్తాంఈ కార్యక్రమంలో సచివాలయం నుంచి మండల స్థాయి వరకు వచ్చిన తరువాత మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి టీమ్‌లు వస్తాయో ఆ టీమ్‌లో నుంచి ఆణిముత్యాలను వెతికేందుకు ప్రొఫెషనల్ లీగ్‌లో ఉన్న టీమ్స్ అన్ని రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి ఆ పిల్లలకు తోడ్పాటు ఇచ్చేందుకు సహాయంగా ఉంటాయి. ప్రతిభ కలిగిన వారిని ఆణిముత్యాలుగా మలిచే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు టీమ్‌లు ముందుకు వచ్చాయి అని సీఎం తెలిపారు. క్రికెట్‌కు సంబంధించి చెన్నై సూపర్ కింగ్స్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ముందుకు వచ్చాయని నియోజకవర్గ స్థాయి నుంచి వీళ్లంతా మనం ఆడేఆటను చూసేందుకు వస్తారని ఆణిముత్యాలను వెతికి వారికి మెరుగులు దిద్ది అంతర్జాతీయ, జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఈటీమ్స్ తోడుగా ఉంటారని తెలిపారు. బ్యాడ్మింటన్‌కు సంబంధించి శ్రీకాంత్, పీవీ సింధు భాగస్వాములు అవుతున్నారని, శ్రీకాంత్ సింధులకు మన రాష్ట్రంలో ఒకరికి మరొకరికి తిరుపతిలో ల్యాండ్ ఇచ్చామని చెప్పారు. బ్యాడ్మింటన్ అకాడమీలు స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా వీరికి సహకరిస్తుందని శ్రీకాంత్, సింధు మెంటార్లుగా వ్యవహరిస్తారని ప్రతిభ కలిగిన మన పిల్లలకు వీరు తోడుగా నిలుస్తారని తెలిపారు. వాలీబాల్‌కు సంబంధించి ప్రైమ్ వాలీబాల్, కబడ్డీకి సంబంధించి ప్రోకబడ్డీ ఆర్గనైజర్లు ముందుకు వచ్చారని, వీరంతా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తారని, టాలెంట్ హంట్‌లో భాగస్వాములు అవుతారని తెలిపారు. మనం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర టోర్నీ ప్రతి సంవత్సరం జరుగుతుందని గ్రామస్థాయి నుంచి మొదలై మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని, ప్రతి సంవత్సరం ఆడుదాం ఆంధ్ర జరుగుతున్నప్పుడు గ్రామాల్లో ఆరోగ్యపరమైన అవగాహన టాలెంట్ హంట్ కొనసాగుతుందని మరిన్ని ఆణిముత్యాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి వెళ్తాయని తెలిపారు. సచివాలయ స్థాయి నుంచి కిట్లు పంపిణీ చేస్తున్నామని, సచివాలయ స్థాయి మండల స్థాయి నుంచి గెలిచిన వారికి నియోజకవర్గ స్థాయిలో ఆడేందుకు ప్రొఫెషనల్ కిట్లు పంపిణీ జరుగుతుందని వివరించారు. మనం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుగుతుందని ప్రతి ఏటా కిట్లు ఇస్తూ మన పిల్లలను ప్రోత్సహించే కార్యక్రమం జరుగుతుందని సీఎం ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ స్థాయి నుంచి చూస్తే దాదాపుగా 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. 88.66 లక్షల మంది ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేయడానికి ముందుకువచ్చారని, దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి 22 లక్షల 85 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆడుదాం ఆంధ్రాకు ఈరోజు నుంచి శ్రీకారం చుడుతున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను. దాదాపుగా 15,000 సచివాలయాల పరిధిలో ఇప్పటికే 9000 ప్లే గ్రౌండ్లు గుర్తించి సిద్ధం చేశాం. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీ గ్రౌండ్స్, యూనివర్సిటీ గ్రౌండ్స్, మున్సిపల్ స్టేడియాలు జిల్లా స్పోర్ట్స్ కాంప్లెక్స్ అన్నింటినీ గుర్తించి డెవలప్ చేసుకుంటున్నాం. రాబోయే రోజుల్లో పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సాహం జరుగుతుంది. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ విషెస్.. మీ అన్నగా తెలియజేస్తున్నాను. దేవుడి చల్లని దీవెనలు రాష్ట్రానికి మన ప్రభుత్వానికి నా తమ్ముళ్లందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# ఎవరికిఎర్త్.. ఎవరికిబెర్త్...

## తూ.గో.లో చర్చోపచర్చలు

కాకినాడ, డిసెంబర్ 26, రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఆయా పార్టీల అధినాయకత్వం ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో జనసేనకు పట్టున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా టీడీపీ ఆశావహుల్లో ఒకటే టెన్షన్ పట్టుకుంది. ఇన్నాళ్లు ప్రజల్లో తామే అభ్యర్థులమన్న నమ్మకంతో కష్టపడ్డ టీడీపీ నాయకుల ఆశలు గల్లంతవ్వడం ఖాయమని ప్రచారం జరుగుతుండడంతో గెలుపు దగ్గర్లోనే ఉన్నా పోటీచేసే అవకాశం లేకపోతోందంటూ తలలు పట్టుకుంటున్నారట. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా ఏడు నుంచి తొమ్మిది స్థానాల్లో జనసేన ఎగరేసుకుపోతుందని జోరుగా ప్రచారం జరుగుతుండడంతో ఆ నియోజవర్గాల్లోని టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జులు ఒకటే హైరానా పడుతున్నారు. జనసేన పార్టీకు మంచి పట్టున్న ప్రాంతం అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాగా ఈ జిల్లా పరిధిలోనే మూడు స్థానాలు జనసేన పోటీచేస్తుందని ఇప్పటికే ఆ పార్టీ నాయకులు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఇందులో ప్రధానంగా రాజోలు, అమలాపురం, రామచంద్రపురం, పి.గన్నవరం నియోజకవర్గాల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గం జనసేన పార్టీ గెలుచుకున్న ఏకైక నియోజకవర్గం. అయితే ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వైసీపీ గూటికి చేరుకోవడంతో ఈ స్థానం నుంచి ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ గెలిచి తీరుతామని మలికిపురం వారాహి సభ సందర్భంగా స్వయంగా జనసేనాన్ని ప్రకటించారు. అయితే ఇక్కడ టీడీపీ నుంచి బలమైన అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు ఉండడం ఈసారి టీడీపీనే దక్కించుకుంటుందని ప్రచారం జరుగుతుంది. అమలాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్‌ను టీడీపీ వదులుకుంటుందా అంటూ టీడీపీ నాయకులు చెప్పుకుంటున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావుపై సొంత పార్టీలోనే వ్యతిరేకత ఉండడంతో జనసేనకు కలిసి వచ్చే అంశంగా మారింది. దీంతో జనసేనకు టిక్కెట్టు ఇవ్వాలని ఆ పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పి.గన్నవరం నుంచి జనసేనకు టిక్కెట్టు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తుండగా ఒకే జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వుడు స్థానాలనుంచి జనసేనకు కేటాయించడం జరగదని చర్చ జరుగుతుంది.

## 28 వతేదిన మున్సిపల్ కౌన్సిల్ సదారణ సమావేశం :రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారెన్యూస్‌నంద్యాల మా ప్రతినిధిడిసెంబర్26:- మున్సిపల్ కౌన్సిల్ సదారణ సమావేశం ఈ నెల 28 వతేదిన జరగనున్న నేపథ్యంలో ప్రదాన ఎజెండా సిద్దమయిం దని కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ రవి చంద్రా రెడ్డి మంగళవారం మున్సిపల్ కార్యాలయం యందు మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి తగు విధంగా అజెండా ను పొందుపరచడం జరిగిందన్నారు. సమావేశానికి కౌన్సిలర్లు అధికారులంతా హజరు కావాలని కోరారు .అజెండా పత్రాలను ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్లకు పంపించామని తెలిపారు

## మహానంది క్షేత్రంలో తమిళనాడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ జడ్జిలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 26-శ్రీ మహానందిశ్వర స్వామి కామేశ్వరి అమ్మవారిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి నరేంద్ర గారు . తమిళనాడు హైకోర్టు జడ్జి కార్తికేయన్ గారు దర్శించుకున్నారు. వీరి వెంట ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీ కాపు చంద్రశేఖర్ రెడ్డి . అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం శేష వస్త్రాలు. ప్రసాదాలు. అందజేశారు.

## నంద్యాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 26-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను మంగళవారం నంద్యాల పట్టణంలోని ఎస్పిజి క్రీడా మైదానంలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామున్,ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,రాష్ట్ర ముస్లిం మైనారిటీ ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ మభూన్నిసా. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్,రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, డైరెక్టర్ డా. శశికళ రెడ్డి,రాష్ట్ర బెస్తసంఘము డైరెక్టర్ చంద్రశేఖర్,నంద్యాల గోకుల్ కృష్ణారెడ్డి, జిల్లా క్రీడా ప్రాదికారత అభివృద్ధి అధికారి రాజు, అట్టహాసంగా ప్రారంభించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ నిర్వహించని విధంగా ఆడుదాం ఆంధ్ర క్రీడ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నది, క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీసేందుకు సచివాలయాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడ సంబరాలకు విశేష స్పందన లభించింది. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. . ఈ పోటీలు డిసెంబర్ 26 నుండి ఫిబ్రవరి10వ తేదీ వరకు 47 రోజులపాటు నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతలో క్రీడోత్సాహాన్ని నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల వ్యయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి మున్సిపల్ కౌ న్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు ఇంచార్జ్ లు,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటీర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ పాస్టర్లకు నూతన వస్త్రాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 26-నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ 38వ వార్డులో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని టిడిపి సీనియర్ నాయకులు, 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫారుక్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ఫరూక్, తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాలు ఇవ్వడం అభినందనీయమని బుగ్గరాముడు ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కొనియాడారు. పవిత్ర క్రిస్మస్ పండుగ నాడు నూతన వస్త్రాలు ఇచ్చి పాస్టర్ల ఆశీర్వాదం స్వీకరించడం మా పూర్వజన్మ సుకృతమని టిడిపి నాయకులు తాడికొండ బుగ్గ రాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మహేష్ బాబు, మోతే జమ్మడగ, మోతే మౌలాలి, మునగాల రమేష్ రెడ్డి, నాగేంద్ర ఇమామ్ హుస్సేన్ శివ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. దాదాపుగా50మందివైయస్సార్ నగర్, నంద మూరినగర్ పాస్టర్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.

## సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 99 మీటర్ల సిపిఐ జెండాతో భారీ ప్రదరన



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 26-సిపిఐ 99 వ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా నంద్యాల పట్టణంలో 99 మీటర్ల ఎర్రజెండాతో గాంధీచౌక్ నుండి సాయిబాబానగర్ సిపిఐ పార్టీ కార్యాలయం వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారుల దప్పులతో భారీ ప్రదర్శన నిర్వహించి, పార్టీ పతాకావిష్కరణ గావించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ఏ సలాంఖాన్ 10 కేజీల భారీ కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గసభ్యులు కె. భాస్కర్, మోటా రాముడు, నాగ రాముడు, ధనుంజయుడు, పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు, డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఏ శివయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు సామేలు, సుబ్బారెడ్డి, బాలకృష్ణ, సుబ్బయ్య, నరసింహులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు డి గోకారి, రమేషు, దప్పు రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా కోశాధికారి సురేష్, ఏఐవైఎఫ్.జిల్లా సహాయ కార్యదర్శి విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ నగరంలో ఆవిర్భవించి స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్బంధాలు సైతం అనుభవించి అనేక త్యాగాలు చేసిందని ఆనాటి పోరాటంలో కమ్యూనిస్టులపై పెషావర్, మీరట్ లాంటి కుట్ర కేసులను పెట్టి ద్వీపాంతర జైలు శిక్షలు వేశారని, పోరాటాల ద్వారా వచ్చిన స్వాతంత్రానంతరం దేశంలో సమసమాజ నిర్మాణ స్థాపన కోసం, నిరుపేదల అభ్యున్నతి కోసం కార్మికుల, కర్షకుల హక్కుల కోసం దేశంలో కులమతాలకతీతంగా మత సామరస్యాన్ని కాపాడాలని నివాస స్థలం కోసం వీరోచిత పోరాటాలు చేసి లక్షలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ విభజన హామీలలో ప్రధానమైన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, దేశంలో విపరీతంగా పెరిగిపోయిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు,నిత్యావసర సరుకుల అధిక ధరలు తగ్గించాలని పోరాడింది సిపిఐ పార్టీ అన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, దేశ ప్రజల ఐక్యతతో మతోన్మాదులను, మతచాందసవాదులను, దోపిడీదారులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వెంకటకృష్ణ, రమేష్, ఆనంద్, మహిళా సమాఖ్య నాయకురాలు షేక్మున్ని, సుబ్బమ్మ,రాములమ్మ, శ్యామలమ్మలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కాదు పోరాడుదాం ఆంధ్ర :సిఐటియు



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 26 - విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఎస్ఎస్సి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం శ్రీనివాసులు గారు సిఐటియు జిల్లా కార్యదర్శి వీ బాల వెంకట్ స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు సమ్మెను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పిఆర్సి అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గం. స్వయంగా ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసిన మినిమం ఆఫ్ టైమ్ స్కిల్ పై జీఓలు మీద జీవోలు ఇచ్చి, అమలు చేయడం లేదు. త్వరలో అమలు చేస్తున్నామని శాసన మండలిలో ఈ ప్రభుత్వం మరియు విద్యాశాఖా మంత్రి గారు లిఖితపూర్వంగా సమాధానం ఇచ్చి మూడేళ్ళు గడిచిన అమలు లేదు. కొన్ని విభాగాలకు, కెజిబివి టీచర్స్ లకు అరకొర జీతాలు పెంచి చేతులు దులుపుకున్నారు. కొన్ని విభాగాలకు పిఆర్సి అమలు లేదు, పెంపు అమలు లేదు. ఉద్యోగుల మధ్య విభేదాలు, విభజన సృష్టించే విధానాలను అమలు చేస్తూ, ఉద్యోగ సంఘాలతో మాట్లాడి సంప్రదాయాన్ని గాలికి వదిలేశారు. సమగ్ర శిక్షా లో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ, కొత్త విధానాలకు తెరలేపారు. పాత వారికి జీతం పెంచకుండా, కొత్తగా నియమితమైన వారికి జీతం పంచే సాంప్రదాయాన్ని ప్రారంభించారు. పార్ట్ టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తున్నారు. ఎన్నికల కంటే ముందు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విదాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి, ఒక్క సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపలేదు. ఈ నేపథ్యంలో క్రింది కోర్కెలు పరిష్కారం కోసం డిసెంబర్ 20, 2023 వ తేది నుండి సమగ్ర శిక్షా పరిదిలో పనిచేస్తున్న మండల విద్యాశాఖా కార్యాలయం లో పనిచేస్తున్న సి.ఆర్.ఎం.టి , డేటా ఎంట్రీ ఆపరేటర్స్. ఎం.ఐ. ఎస్ కోర్డినేటర్స్, మండల లెవెల్ అకౌంటెంట్స్, మెసెంజర్స్, సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ , భవిత ఆయ, పిజియోతెరపిస్టులు. హై స్కూల్స్ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో పనిచేస్తున ఆర్ట్, క్రాఫ్ట్, పి.ఈ.టి పార్ట్ టైం టీచర్స్, జిల్లాల కార్యాలయం లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్స్, మెసెంజర్స్, సిస్టం అనాలిసిస్టూ, కాంట్రాక్టు అసిస్టెంట్ సిక్టోరియాల్స్, సైట్ ఇంజినీయర్స్, కస్తూరిభా స్కూల్స్ లో పనిచేస్తున్న సిబ్బంది ప్రిన్సిపాల్స్, టీచర్స్ , పి.ఈ టీలు, కాలేజీలో పనిచేస్తున్న పి.జి. టీలు, కంప్యూటర్, ఒకేషనల్ పార్ట్ టైం టీచర్స్, అకౌంటెంట్స్, అటెండర్స్, వంట మనుషులు, సీపర్స్, డే అండ్ నైట్ వాచ్-విమెన్స్, స్కావెంజర్, ఉర్దూ, అరబిక్ టీచర్స్ డిసెంబర్ 20 నుండి నిరవధిక సమ్మె. ఈ లోగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము అన్నారు ఈ సమ్మె కార్యక్రమంలో పద్మావతి గారు సురేఖ సుమలత రామకృష్ణ గోపాల్ వినోద్ రఫీ తో పాటు జిల్లాలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు

## భాష్యం స్కూల్ ని తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



రంగారెడ్డి. విభారె న్యూస్ డిసెంబర్ 26 ఎమ్మిగనూరు. పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి రంగారెడ్డి ఆకస్మితంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల నాపై పాఠశాల ప్రిన్సిపాల్ మాచాని కవితని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు అనేది తరగతి గదిలో ఉండి డీఈవో పరిశీలించారు. రెండో తరగతి గదిలోని విద్యార్థులతో హిందీ పాఠ్యాంశాన్ని చదివించారు. చక్కగా కాడవటంతో పిల్లల్ని డీఈవో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు .నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిఈఓ తో పాటు ఎంఈఓ -2 మధుసూదన్ రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ మాచాని కవిత తదితరులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్.



విభారె న్యూస్ డిసెంబర్ 26 ఎమ్మిగనూరు. 26-12-2023 న ఎమ్మిగనూరు నియోజక వర్గం గ్రామ/వార్డు సచివాలయాల స్థాయి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ ను స్థానిక వీవర్స్ కాలనీ మైదానం నందు ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో,కబడ్డీ క్రీడల యందు 26 సచివాలయాల నుండి 828 టీం లకు గాను 437 మ్యాచ్ లు జరుగనున్నాయి. ఈరోజు వీవర్స్ కాలనీ మైదానం మరియు సొగనూరు రోడ్ స్కూల్ మైదానం నందు క్రికెట్ క్రీడ నుండి 13 సచివాలయాల నుండి క్రీడాకారులు పోటీ పడటం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి,తహసిల్దారు ఆంజనేయులు,ఎం. పి.డి. ఓ. బంగారమ్మ, డి.ఆర్.డి.ఎ.పి.డి., ఎం.ఈ.ఓ.ఆంజనేయులు,పి.డి లు అస్లామ్, శ్రీనివాసులు, మారుతా త్మజా,రాజా రామ్ మోహన్,హేమలత, సుజన కుమారి, నాగేశ్వరి, సత్య నారాయణ, దేవపుత్ర,ఇతర నాయకులు,సచివాలయంసిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీపీఐ పోరాటాలనే కాదు సామాజిక సేవలో ముందుంటారు.- సీతారామయ్య డి.ఎస్.పి.-గంగిరెడ్డి మున్సిపల్ కమిషనర్.

విభారె న్యూస్ డిసెంబర్ 26 ఎమ్మిగనూరు. సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని డి.ఎస్.పి సీతారామయ్య మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ నాయకులు పోరాటాలనే కాదు,సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని వారు తెలిపారు. యువత రక్తదానం లో పాల్గొని రక్తం దానం చేసిన వారందరికీ వారు అభినందన తెలిపారు. యువత పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమంలో పాల్గొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో 27 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు బజారి దాదావాలి జబ్బార్కాజా, రాజీవ్, విజయేంద్ర తిమ్మ గురుడు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190